క్లుప్తంగా

'జగనన్న సురక్ష' షెడ్యూలు ఖరారు

టెక్కలి: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా జూలై 1 నుంచి మండలంలో ప్రత్యేక క్యాంపులు నిర్వహించేందుకు షెడ్యూల్ ఖరారు చేసినట్లు ఎంపీడీవో హెచ్.వి.రమణమూర్తి సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రతిరోజూ ఉదయం 9:30 గంటల నుంచి క్యాంపులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. 1వ తేదీన లింగాలవలస, బూరగాం, 4వ తేదీన పోలవరం, అయోధ్యపురం, 6వ తేదీన పెద్దసాన, గూడేం, 11న మేఘవరం, నరసింగపల్లి, 13న తిర్లంగి, పాతనౌపడ, 15న బొప్పాయిపురం, తలగాం, 18న చాకిపల్లి, రావివలస, 20న టెక్కలి-1, 2 గ్రామ సచివాలయాలు, 22న టెక్కలి-4, 3 గ్రామ సచివాలయాలు, 25న తొలుసూరుపల్లి, టెక్కలి-5 గ్రామ సచివాలయాల్లో ప్రత్యేక క్యాంపులు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

గిరిజన ప్రాంతాల్లో బోరుబావులు


కొయిటాసాయిలో బోరు తవ్వుతున్న దృశ్యం

మందస: మండలంలోని గిరిజన పంచాయతీలైన బొగాబంద, బసవసాయి పరిధిలోని గ్రామాల్లో బోరు బావుల నిర్మాణాలు జరుగుతున్నాయి. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచ్‌లు రౌతు జయలక్ష్మి, సవర విజయలక్ష్మి ఆధ్వర్యంలో మంచినీటి బోరు బావులను రెండు రోజులుగా ఆయా ప్రాంతాల్లో తవ్వుతున్నారు. బోర్ల నిర్మాణం చేపట్టిన గ్రామాల్లో మంచినీరు చక్కగా పడిందని, తక్షణమే వీటిని పూర్తి చేసి, అందుబాటులోకి తీసుకువస్తామని తెలియజేశారు.

చెరువు కబ్జాపై ఫిర్యాదు


స్పందనలో జేసీ నవీన్ కుమార్‌కు ఫిర్యాదు చేస్తున్న చక్రవర్తి

సంతబొమ్మాళి: మండలంలోని నౌపడలో కొత్త గుండం చెరువు కబ్జాను వదిలివేసి, తమ ఆస్తులపై దాడులు చేస్తున్నారని కెనడియాన్ బాపిస్ట్ మిషన్ సంస్థల ఆస్తుల పరిరక్షణ కమిటీ మెంబర్ చక్రవర్తి కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో జేసీ నవీన్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. కొందరు వ్యక్తులు చెరువును కబ్జా చేసి ఎత్తు చేయడం వలన వర్షపు నీరు, మురుగునీరును తమ సంస్థకు చెందిన సీపీఎం ఎయిడెడ్ పాఠశాల ఆవరణలోకి మళ్లించే ప్రయత్నం అధికారులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో వర్షపు నీరు, మురుగు నీరు చెరువులో నిల్వ ఉండడం వల్ల ఎటువంటి సమస్య రాలేదని, చెరువు కబ్జాకు గురైన తర్వాత సమస్యలు ఉత్పన్నమవుతున్నాయన్నారు. దీనిపై స్పందించి న్యాయం చేయాలని కోరారు.

కిడ్నీ బాధితులకు మందులు పంపిణీ


మందులు అందజేస్తున్న సంస్థ ప్రతినిధులు

వజ్రపుకొత్తూరు రూరల్: మండలంలోని డోకులపాడులో ఉపాస, ఆత్మీయ సంస్థలు సంయుక్తంగా మిషన్ ఉద్దానం ఆధ్వర్యంలో 60 మంది కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ఉచితంగా మందులు సోమవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఐ ప్రతినిధులు డాక్టర్ దిలీప్, డాక్టర్ వెంకట్, ఉద్దాన మిషన్ ప్రతినిధి డాక్టర్ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షపై అవగాహన


అవగాహన సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

కోటబొమ్మాళి: మండలంలోని కొత్తపల్లి, చిన్నసాన సచివాలయాల్లో జగనన్న సురక్షపై సోమవారం సచివాలయ సిబ్బంది, వలంటీర్లకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ దుబ్బ వెంకటరమణారావు, జేసీఎస్ కన్వీనర్ జి.నాగభూషణరావు, సర్పంచ్‌లు బొనే ఎల్లయ్య, బి.రాము తదితరులు పాల్గొన్నారు.

వేలానికి ఆటో

మందస: స్థానిక పోలీసుస్టేషన్‌లో వేలానికి ఆటో ఉన్నట్లు ఎస్ఐ వై.రవికుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈనెల 28వ తేదీన స్టేషన్‌లో వేలం వేయనున్నామని, ఆసక్తి ఉన్నవారు పీఎస్‌లో సంప్రదించాలని కోరారు.

నవరత్నాలతో రాష్ట్రంలో నవశకం


మాట్లాడుతున్న రాష్ట్ర మంత్రి సీదిరి అప్పలరాజు

- మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు
- చినవంకలో గడప గడపకూ మన ప్రభుత్వం

వజ్రపుకొత్తూరు రూరల్: అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న నవరత్నాలు పథకాలతో రాష్ట్రంలో నవశకం వచ్చిందని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. మండలంలోని చినవంకలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైఎస్సార్‌సీపీ హయాంలో రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి నిష్పక్షపాతంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలియజేశారు. పథకాలకు మధ్యవర్తులు లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకే సంక్షేమ నిధులు చేరవేస్తున్నామని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక పలాస నియోజకవర్గంలో ఘననీయంగా అభివృద్ధి జరుగుతోందని తెలియజేశారు. అనేక శాశ్వత కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని, అందులో భాగంగా నిర్మించిన కిడ్నీ రీసెర్చ్ కేంద్రం, సూపర్ స్పెషాలిటీ అస్పత్రి ప్రారంభానికి జూలైలో సీఎం జగన్ పలాస రానున్నారని తెలిపారు. అలాగే గుశ్లలపాడు రోడ్డు నిర్మాణ పనులను ఈ వారం రోజుల్లో ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.

ప్రజలను మభ్యపెట్టేందుకు కుట్రలు

ఎన్నికలు సమీపిస్తుండడంతో ప్రజలను మభ్యపెట్టేందుకు టీడీపీ అధినేత చంద్రబాబు కుట్రలు పన్నుతున్నారని మంత్రి సీదిరి ఆరోపించారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రజలను పట్టించుకోకుండా, మరలా అధికారం ఇస్తే లక్షాధికారులు చేస్తామని ఆయన చెబుతున్న మాటలు ప్రజలు నమ్మరన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు టీడీపీకి శాశ్వత సమాధి కడతారని ధ్వజమెత్తారు. అనంతరం ప్రతి ఇంటికీ వెళ్లి గత నాలుగేళ్లుగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను తెలియజేశారు. స్థానిక సమస్యలు తెలుసుకొని పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. ఉప సర్పంచ్ రెయ్యి శ్రీను, సాధికారిత అధ్యక్షుడు సైని కేశవరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పాలిన శ్రీనివాస్, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్, మండల అధ్యక్షుడు పి.గురయ్యానాయుడు, పీఏసీఎస్ అధ్యక్షుడు దువ్వాడ మధుకేశ్వరరావు, పార్టీ ప్రధాన కార్యదర్శి టి.శాంతారావు, వైస్ ఎంపీపీ వంక రాజు, ఎంపీటీసీ కె.భాగ్యలక్ష్మి, బగాది శ్రీకాంత్, పీఏసీఎస్ డైరెక్టర్ బగాది హరికృష్ణ, సాన కృష్ణ, సర్పంచ్‌లు, పార్టీ నాయకులు సర్తు లక్ష్మీనారాయణ, ఇరోతు హేమంత్, బత్తిని లక్ష్మీనారాయణ, తామాడ సరస్వతి, వడ్డి కర్ణాకర్, కె.ఢిల్లేశ్వరరావు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

'ప్రతి ఇంటికీ పథకాలు చేర్చడమే లక్ష్యం'


మాట్లాడుతున్న జయరాం

నందిగాం: అర్హత ఉన్న ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు చేర్చడమే జగనన్న సురక్ష పథకం ఉద్దేశమని జగనన్న సచివాలయ కన్వీనర్ల మండల చైర్మన్ జద్యాడ జయరాం అన్నారు. మండలంలోని రథజన బొడ్డపాడు, కాపు తెంబూరు సచివాలయాల్లో సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, గృహ సారథులతో అవగాహన సదస్సు సోమవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేనివిధంగా ప్రతీ ఇంటికీ వెళ్లి సమస్యలు తెలుసుకోవడంతో పాటు, అర్హత ఉండి పథకాల లబ్ధి పొందనట్లైతే వారికి సంక్షేమ పథకాలు అందజేయడమే జగనన్న సురక్ష లక్ష్యమన్నారు. నెల రోజులు పాటు జరిగే కార్యక్రమంలో వివిధ కారణాలతో నిలిచిపోయిన పథకాల లబ్ధిదారులకు పథకాలు మంజూరు చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఎంఎల్‌వో గోవిందరావు, సర్పంచ్ పోలాకి మోహనరావు, నాయకులు తిరుపతిరావు, బలరాం, తిర్లంగి వెంకటరావు, పోలాకి చిరంజీవులు, జనార్దనరావు తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి పెద్దపీట


రాయితీ విత్తనాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

వజ్రపుకొత్తూరు రూరల్: రైతు సంక్షేమానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని సర్పంచ్‌లు గూడ గిరిజ, పిట్ట గీతారాణి అన్నారు. మండలంలోని గరుడభద్ర గ్రామ సచివాలయంలో రైతులకు రాయితీపై వరి విత్తనాలను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌కు ముందుగానే రైతులకు అవసరమైన విత్తనాలను అందిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. రైతు భరోసా, రాయితీలపై విత్తనాలు, ఎరువులు, యంత్రాలు, పనిముట్లు అందించి రైతు పక్షపాతిగా నిలుస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పిట్ట సుగుణ, వైఎస్సార్‌సీపీ నాయకులు గూడ ఈశ్వరరావు, వై.అనందరావు, పి.జోగారావు, వై.ధర్మారావు, రాకేష్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

'అందరి భాగస్వామ్యం అవసరం'


మాట్లాడుతున్న ఎంఈవో అప్పారావు

ఇచ్ఛాపురం రూరల్: ప్రభుత్వ పాఠశాలల పర్యవేక్షణలో అందరి భాగస్వామ్యం అవసరమని ఎంఈవో కురమాన అప్పారావు అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఈశ్వరరావుతో కలిసి సచివాలయ వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషనల్ అసిస్టెంట్లతో సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులతో సమన్వయం చేసుకొని బడుల్లో జగనన్న విద్యా కానుక కిట్లు విద్యార్థులకు సక్రమంగా అందేటట్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. అమ్మఒడి లబ్ధిదారుల జాబితాలు తల్లిదండ్రుల సమక్షంలో వెలువరచాలని, వాటి వినియోగంపై అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు. పాఠశాలల్లో ప్రతిష్టాత్మకంగా అమలవుతున్న జగనన్న 'గోరుముద్ద'ను పరిశీలించి, నాణ్యతలపై అప్రమత్తంగా ఉండాలని, విద్యార్థుల హాజరుపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని పేర్కొన్నారు.

సమగ్ర భూసర్వేను వినియోగించుకోండి


మాట్లాడుతున్న డీటీ రామచంద్రరావు

కవిటి: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న సమగ్ర భూహక్కు-భూ రక్ష కార్యక్రమాన్ని రైతులంతా వినియోగించుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ పడాల రామచంద్రరావు, ఎంపీడీవో పి.సూర్యనారాయణ సూచించారు. మండలంలోని రాజపురం రెవెన్యూ గ్రామంలో సమగ్ర భూసర్వే కార్యక్రమం నిర్వహణపై గ్రామసభ సోమవారం నిర్వహించారు. ప్రతీ రైతు తమ పట్టాదార్ పాసు పుస్తకం, బ్యాంక్ పాసు పుస్తకం, పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో తమ భూముల హద్దులను వచ్చే సర్వే సిబ్బందికి సూచించాల్సిన బాధ్యతను నిర్వర్తించాలన్నారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ మల్లిఖార్జున పాణిగ్రాహి, ఎంపీటీసీ సనపల కృష్ణారావు, వైఎస్సార్‌సీపీ సచివాలయ కన్వీనర్ బెందాళం ఢిల్లీ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు మొక్కలు పంపిణీ


ఉద్యోగులకు మొక్కలు అందిస్తున్న గ్రీన్ ఆర్మీ సభ్యులు

కాశీబుగ్గ: పలాస మండలం రెంటికోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గ్రీన్‌ఆర్మీ సభ్యులు మొక్కలు పంపిణీ కార్యక్రమం సోమవారం చేపట్టారు. ఆస్పత్రిలో పనిచేస్తున్నటువంటి సుమారు 20 మంది ఉద్యోగులకు ఇంట్లో పెంచుకొనే మొక్కలను అందించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బాడ వెంకటమోహన్ మొక్కల ఆవశ్యకత గురించి వివరించారు. కార్యక్రమంలో గ్రీన్‌ఆర్మీ అధ్యక్షుడు బోనెల గోపాలరావు, ఉద్యోగులు రుషికేశ్వరరావు, పీహెచ్ఎంఎం సత్యవతి, ఈశ్వరమ్మ, ప్రభావతి, గ్రీన్ సభ్యులు పొట్నూరు శ్రీనివాసరావు, నూకల సుందరరావు, పేరాడ మన్మథరావు, కొత్తపల్లి చిన్నాచారి, బోకర దుర్యోధన, తివడాన శంకర్ తదితరులు పాల్గొన్నారు.

'మహిళా సంఘాలు అభివృద్ధి సాధించాలి'


మాట్లాడుతున్న చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి

ఇచ్ఛాపురం: ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళా సంఘాలు ఆర్థికాభివృద్ధి సాధించాలని మున్సిపల్ చైర్ పర్సన్ పిలక రాజలక్ష్మి అన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఉన్న మెప్మా కార్యాలయంలో 23వ వార్డుకి చెందిన 31 మహిళా సంఘాలతో సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై సమీక్ష నిర్వహించారు. దీనిలో భాగంగా వైఎస్సార్ ఆసరా, సున్నావడ్డీ, రుణమాఫీ, వైఎస్సార్ చేయూత వంటి పథకాలు గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మెప్మా సీఎంఎం జానకిరామారావు, సీవోలు బాలరాజు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

బెల్లుపటియాలో గడప గడపకూ నేడు

మందస: మండలంలోని బెల్లుపటియా పంచాయతీలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించనున్నట్లు సర్పంచ్ అగ్గున్న రమణమ్మ సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనాలని కోరారు.

ఉన్నత పాఠశాలగా అప్‌గ్రేడ్ చేయాలి


మంత్రికి వినతి పత్రం అందజేస్తున్న ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్

సోంపేట: మండలంలోని జింకిభద్ర ప్రాథమికోన్నత పాఠశాలను ఉన్నత పాఠశాలగా అప్‌గ్రేడ్ చేయాలని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్ కోరారు. ఈ మేరకు విద్యాశాఖ మంత్రి బొత్స సత్యన్నారాయణను ఆయన కార్యాలయంలో సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. పాఠశాలను అప్‌గ్రేడ్ చేయడానికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఆయనతో పాటు తామడ చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

'అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి'


మాట్లాడుతున్న హెచ్ఎం సింహాచలం

ఇచ్ఛాపురం: ప్రభుత్వం అందజేస్తున్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ప్రభుత్వోన్నత పాఠశాల హెచ్ఎం, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం అన్నారు. పాఠశాల ఆవరణలో విద్యాశాఖ ఆదేశాల మేరకు తల్లిదండ్రుల సమావేశం సోమవారం నిర్వహించారు. పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ భీష్మ, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

'విద్యుత్ ఛార్జీలు తగ్గించాలి'

మందస: విద్యుత్ ఛార్జీలను తక్షణమే తగ్గించాలని కోరుతూ వామపక్షాల ఆధ్వర్యంలో సోమవారం మందసలో సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. విద్యుత్ ఛార్జీల భారం ప్రజలందరిపై పడిందని, ఈ భారాన్ని ప్రభుత్వమే భరించాలని కోరారు. ట్రూఅప్ ఛార్జీల పేరుతో పేదలకు అన్యాయం జరుగుతోందన్నారు. ప్రభుత్వం ప్రజలు సంక్షేమాన్ని ఆలోచించి, పెరిగిన ఛార్జీలను తగ్గించాలని, లేకపోతే మరిన్ని పోరాటాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకుడు ఎన్.గణపతి, సీపీఐ నాయకుడు చాపర సుందర్‌లాల్, న్యూడెమోక్రసీ నాయకుడు వంకల మాధవరావు, లిబరేషన్ నాయకుడు మద్దిలి రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణలు తొలగింపు


ఆక్రమణలు తొలగిస్తున్న దృశ్యం

ఇచ్ఛాపురం: పట్టణంలోని ఆస్పత్రి రోడ్డులో ఉన్న వక్ఫ్ భూములకు చెందిన 4.86 ఎకరాల పీర్లపంజా స్థలంలో ఎటువంటి అనుమతులు లేకుండా జరిగిన ఆక్రమణలను వక్ఫ్‌బోర్డు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సోమవారం తొలగించారు. వక్ఫ్‌బోర్డు ఉన్నతాధికారి షరీన్ బేగమ్ ఆదేశాల మేరకు కలెక్టర్, స్థానిక తహసీల్దార్‌లు మున్సిపల్ కమిషర్‌కి ఆక్రమణలు తొలగించాలని ఉత్తర్వులను జారీ చేశారు. ఈ మేరకు సోమవారం 204/3 సర్వే నంబర్ పీర్లపంజాలో జరిగిన ఆక్రమణలను పోలీసుల సమక్షంలో తొలగించారు. కార్యక్రమంలో జానబ్ మసూద్ ఇబ్రహీం, జీనబ్ అబ్దుల్ కుద్దూస్, జానబ్ షేక్ సులేమాన్, అబ్దుల్ సాదిక్ షేక్, అహ్మద్ మోహిద్దీన్, మహమ్మద్ రియాజ్ ఖాన్, షేక్ అలీషా తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటడం సామాజిక బాధ్యత


మొక్కలు నాటుతున్న దృశ్యం

టెక్కలి: మొక్కలు నాటడం సామాజిక బాధ్యత అని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కేంద్ర మాజీమంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్, వైఎస్సార్‌సీపీ నాయకురాలు దువ్వాడ వాణి అన్నారు. మండలంలోని రావివలస గ్రామంలో సోమవారం మొక్కలు నాటే కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పర్యావరణాన్ని కాపాడడమే కాకుండా, భవిష్యత్ తరాలకు ప్రాణ వాయువులు అందజేయడానికి మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎస్.బాలకృష్ణ, ఎంపీపీ ఎ.సరోజనమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు డాక్టర్ కె.రామ్మోహన్‌రావు, ఎస్.ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

'ఐటీడీఏ సబ్‌ప్లాన్ ఏరియాగా గుర్తించాలి'



తహసీల్దార్ హైమావతికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

కంచిలి: మండలంలోని గిరిజన గ్రామాలను సీతంపేట ఐటీడీఏ సబ్‌ప్లాన్ ఏరియాగా గుర్తించాలని ఆదివాసీ అధికార్ రాష్ట్రీయ మంచ్ అనుబంధంగా ఉన్నటువంటి కంచిలి మండల గిరిజన సంఘం నేతలు డిమాండ్ చేశారు. గిరిజన గ్రామాలు సబ్‌ప్లాన్ పరిధిలో లేకపోవడంతో అన్ని విధాలుగా సబ్సిడీలను, వివిధ పథకాలను నష్టపోతున్నామని వాపోయారు. ఈ మేరకు స్థానిక తహసీల్దార్, మండల వ్యవసాయశాఖ కార్యాలయం, జలంత్రకోట సచివాలయం వద్ద సోమవారం నిరసన కార్యక్రమాలను చేపట్టారు. నువాగడ, కుంబరినౌగాం పంచాయతీల పరిధిలో ఉన్న గిరిజన గ్రామాలతోపాటు మిగతా పంచాయతీల పరిధిలో నివసిస్తున్న గిరిజన కుటుంబాలను కూడా ఐటీడీఏ సబ్‌ప్లాన్ ఏరియాలో చేర్పించాలని నువాగడ సర్పంచ్ సబితా గొమాంగో, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోనారి మోహనరావు డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రస్తుతం ఖరీఫ్ సీజన్‌లో గిరిజన రైతులకు 90 శాతం సబ్సిడీ ధర్పై సరఫరా చేసే వరి విత్తనాలను. ఈ మండల గిరిజన రైతులకు కూడా వర్తించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ ఎస్.హైమావతికి, మండల వ్యవసాయాధికారి బి.ధనుంజయకు వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో స్థానిక నేతలు రుషిబుయ్య, రవీంద్ర గొమాంగో, కుమారి సవర, సవర మోహన్ తదితరులు పాల్గొన్నారు.

రియల్టర్‌కు నోటీసులు


లే అవుట్‌ను పరిశీలిస్తున్న అధికారులు

సంతబొమ్మాళి: నిబంధనలకు విరుద్ధంగా మండలంలోని బోరుభద్రలో అక్రమంగా లే అవుట్ ఏర్పాటు చేసిన రియల్టర్ శ్రీనివాసరావుకు నోటీసులు ఇచ్చినట్లు పంచాయతీ కార్యదర్శి కె.వినోద్ తెలిపారు. బోరుభద్రలో అక్రమ లేఅవుట్లు అనే శీర్షికతో సాక్షి దిన పత్రికలో సోమవారం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఎటువంటి అనుమతులు లేకుండా ఎకరా 56 సెంట్లలో వేసిన లే అవుట్ విషయాన్ని టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్ కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. అలాగే సుడా అధికారి పి.వెంకటేష్ లే అవుట్‌ను పరిశీలించారు. సుడా నుంచి ఎటువంటి అనుమతులు లేవని తేల్చి చెప్పారు. దీనికి సంబంధించిన డేటాను కార్యాలయానికి అందజేస్తానని తెలిపారు.

'మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి'


టెక్కలి: మత్తు పదార్థాల దుష్ప్రయోజనాలు వివరిస్తున్న జూనియర్ సివిల్ జడ్జి తేజా చక్రవర్తి


కోటబొమ్మాళి: కోటబొమ్మాళి-కొత్తపేట మెయిన్ రోడ్డులో విద్యార్థుల మానవహారం

మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని వక్తలు సూచించారు. ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి నియోజకవర్గాల్లో మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మత్తు పదార్థాలతో కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాలపై కఠినమైన చట్టాలు ఉన్నాయని తెలియజేశారు. యువత మత్తు పదార్థాలకు బానిస కాకూదని సూచించారు. మత్తుకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. – సాక్షి నెట్‌వర్క్


కాశీబుగ్గ: పలాస జూనియర్ కళాశాల వద్ద విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న డీఎస్పీ నాగేశ్వరరెడ్డి తదితరులు


ఇచ్ఛాపురం: అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం


సోంపేట: ఎస్ఈబీ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

స్థల వివాదంపై కోర్టులో హాజరు

కంచిలి: మండలంలో అంపురం గ్రామం వద్దనున్న ఆదివారం సంత స్థలంపై కొన్ని రోజులుగా జరుగుతున్న వివాదంపై మండల తహసీల్దార్, అంపురం సర్పంచ్, పలాస ఆర్డీవో కోర్టుకు హాజరు కావాల్సిందిగా ఇటీవల నోటీసులు ఇచ్చారు. ఈ ప్రాప్తికి అంపురం సర్పంచ్ మద్ది మోహిని, మండల పరిషత్ అధ్యక్షుడు పైల దేవదాస్‌రెడ్డి, మిగతా మండల ప్రజాప్రతినిధులతో కలిసి సోమవారం హాజరయ్యారు. సంత స్థలం ప్రజలది అని, కొన్ని కోర్టు ఆర్డర్లుతో పాటు మరికొన్ని సాక్ష్యాలతో ఆర్డీవోకు వివరించారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు గుమ్మడి రామదాసు, మాజీ ఏఎంసీ అధ్యక్షుడు కొల్లి ఈశ్వరరావు పాల్గొన్నారు.